TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 168 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.12.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలంటూ కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హెూటల్‌లో ప్రీ బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం-రాష్ట్రాల సమన్వయం ద్వారానే ఏ దేశమైనా పురోగమిస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ అని చెప్పారు. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుందన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం (వికసిత్ భారత్) లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని ఆయన అభినందించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తాము తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను ఆవిష్కరించామని గుర్తు చేశారు. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుంచి 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నామని వివరించారు. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని చెప్పారు.

సర్‌చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి

ప్రస్తుతం సెస్‌లు, సర్‌చార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరిందని భట్టి విక్రమార్క అన్నారు. దీనివల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫారసు చేసినప్పటికీ రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోందని చెప్పారు. దాదాపు రూ1.55 లక్షల కోట్ల సర్‌చార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలనీ, లేదంటే వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని కోరారు.

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులివ్వాలని సూచించారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటును ప్రకటించాలని కోరారు. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45 వేల కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలని అన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో తమ అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలించాలని కోరారు.

## అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక క్యాలెండర్ క్యాలెండర్ నీ ఆవిష్కరించిన శాసనసభ్యులు పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ క్యాలెండర్ 2026 ఆవిష్కరిస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా అమృత్ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను వెలికి తీసి సమస్య మీద పోరాటం చేసే పత్రిక అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక అని ప్రశ్నిస్తూ సమాజ సమస్యలు ప్రజల గలాన్ని ప్రతిపాదిస్తూ పత్రిక విశ్వాసనీయంగా ముందుకు సాగుతుందని అభినందించారు క్యాలెండర్ ఐస్కరణలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదిత్య కండక్టర్ అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక ఎడిటర్ సింగిడి అమృత్ బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు

## గొడవలొద్దు.. ఇద్దరు సీఎంల నోట ఒకేమాట.. వాటర్ వార్‌కు ఎండ్‌కార్డ్ వేయబోతున్నారా?

అమరావతి, అమృత్ తెలంగాణ: వాటర్ వార్.. తెలుగు స్టేట్స్ మధ్య ఉండే రెగ్యులర్ పంచాయితీ ఇది. ఈ మధ్య గులాబీ బాస్ కేసీఆర్ కామెంట్స్‌తో మళ్లీ రచ్చ అయింది. తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ కామెంట్స్..హరీశ్ కౌంటర్‌తో తెలంగాణలో రాజుకున్న నీళ్ల మంటలు ఏపీకి వ్యాపించాయి. అటు ఏపీలో నాలుగైదు రోజులు వార్ వార్ ట్రెండింగ్ అయింది. ఈ గట్టున మొదలైన పంచాయితీ..ఆ గట్టుకు హీటెక్కించింది.

ఏపీలో టీడీపీ, వైసీపీ వాటర్ వార్ పేరుతో డైలాగ్‌వార్‌కు దిగి మైలేజ్ కోసం ఎత్తుకు పైఎత్తులు వేశాయి. రేవంత్ వ్యాఖ్యలను బేస్ చేసుకుని చంద్రబాబుపై వైసీపీ అటాక్ చేస్తే..హరీశ్‌రావు కామెంట్స్ ఆధారంగా..వైసీపీపై టీడీపీ విమర్శల దాడి చేసింది. మీ హయాంలో అన్యాయం జరిగిందంటే..మీ హయాంలో అంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకున్నారు. ఆ రచ్చ..రాద్ధాంతం అలా కొద్దిగా చల్లబడిందో లేదో..ఇటు ఏపీ సీఎం..అటు తెలంగాణ సీఎం ఇద్దరు..ఒకే రోజు ఒకే రకమైన స్టేట్‌మెంట్స్ ఇచ్చి చర్చకు దారితీశారు.

గొడవలు కాదు తెలుగు జాతి ప్రయోజనాలు ముఖ్యం..

ఇద్దరు సీఎంలు ఒకే వాయిస్ వినిపించడం ఆసక్తికరంగా మారింది. పంచాయితీలు కంటే పరిష్కారం ముఖ్యమన్న తెలంగాణ సీఎం రేవంత్..తెలంగాణాకు నీళ్ళే కావాలని..వివాదాలు వద్దు అన్నారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ ప్రయోజనం పొందాలని భావించడం లేదన్న రేవంత్..చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని చెప్పుకొచ్చారు. అటు సీఎం చంద్రబాబు కూడా ఇదే అర్థం వచ్చేలా మాట్లాడారు. సముద్రంలోకి వెళ్లే నీళ్ల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య గొడవలు ఎందుకు అని ప్రశ్నించారు. నీళ్లు వద్దు గొడవలే కావాలని కొందరు బయల్దేరారని సెటైర్లు వేసిన బాబు..గొడవలు కాదు తెలుగు జాతి ప్రయోజనాలు ముఖ్యమంటూ స్పష్టం చేశారు.

రాయలసీమ రతనాల సీమ కావాలన్న కేసీఆర్..

అయితే ఇద్దరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నోట ఒకే మాట రావడం ఒక రకంగా పాజిటివ్ ఇండికేషనే. వాస్తవానికి నీటి పంచాయితీ ఇప్పటిది కాదు. ఎప్పుడు ఎండ్ కార్డ్ పడుతుందో తెలియదు. బేసిన్లు లేవు భేషజాలు లేవంటూ..మాజీ సీఎం కేసీఆర్ అప్పట్లో ఏపీ సీఎం జగన్‌తో సమావేశం తర్వాత స్టేట్‌మెంట్ ఇచ్చారు. రాయలసీమ రతనాల సీమ కావాలంటూ కూడా చెప్పుకొచ్చారు. అప్పటి సీఎంల భేటీ..నీళ్ల వివాదాన్ని కొలిక్కి తెచ్చిందో లేదో..వారి చర్చలు సఫలం అయ్యాయో,



విఫలం అయ్యాయో ఇప్పటికీ క్లారిటీ లేదు. కానీ నీళ్ల లొల్లి మాత్రం..ఎప్పటికప్పుడు సరికొత్త టర్న్ తీసుకుంటుంది.

నదీ జలాలపై వివాదం పరిష్కారం అవుతుందా?

అయితే చంద్రబాబు, రేవంత్ మధ్య సాన్నిహిత్యంతో..కృష్ణా, గోదావరి నదీ జలాలపై వివాదం పరిష్కారం అవుతుందా అన్న చర్చ మొదలైంది. కేంద్ర ప్రభుత్వం పెద్దన్న పాత్రతో ఇద్దరు సీఎంలు సామరస్య పూర్వక వాతావరణంలో జల జగడాలను పరిష్కరించుకునే దిశగా అడుగులు వేస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. 2024 జూలై నెలలో ఏపీ, తెలంగాణ సీఎంల భేటీ జరిగింది. ఆ సమావేశంలో విభజన అంశాలు, షెడ్యూల్ 9లోని వివాదాలపై డిస్కస్ చేశారు. ఉద్యోగులు, ఆస్తుల విభజన అంటూ కొద్ది రోజులు హడావుడి నడిచింది. ఫైనల్ ఔట్ పుట్ ఏంటో ఇప్పటికీ స్పష్టత లేదు.

అయితే ఇప్పుడు నీటి వాటాల విషయంలో ఇద్దరు సీఎంలు ఒకే తీరుగా స్పందించడం మాత్రం కాస్త సానుకూలమైన అంశం. ఏది ఏమైనా రెండు తెలుగు రాష్ట్రాలకు జీవ నదులు అయిన కృష్ణా, గోదావరి జలాలపై వివాదాల కంటే పరిష్కారాలే ముఖ్యమని బాబు, రేవంత్ కోరుకోవడం అయితే..ఆహ్వానించదగ్గ విషయమే. కాకపోతే వాటర్ వార్‌పై కూర్చొని మాట్లాడుకుని సమస్యను సాల్వ్ చేస్తారా? వాటర్ ఇష్యూ ఎప్పటికప్పుడు రాజకీయ అంశంగానే ఉండిపోతుందా అనేదే చూడాలి.

## తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అసలేం జరుగుతోంది? ఒకరి గెలుపు మరొకరికి ఎందుకు ఆనందాన్ని ఇస్తున్నట్లు?

అమరావతి, హైదరాబాద్, అమృత్ తెలంగాణ: పార్టీలు వేరు. ప్రాంతాలు వేరు. కానీ ఆ పార్టీ ఈ పార్టీతో దోస్తీ..ఈ పార్టీ ఆ పార్టీతో దోస్తీ.. ఇదే ఇప్పుడు తెలంగాణలో ట్రెండింగ్ టాపిక్. ఏపీ సీఎం, తెలంగాణ సీఎం దోస్తులు అంటూ బీఆర్ఎస్, వైసీపీ ప్రచారం చేస్తున్నాయ్. వైసీపీ, బీఆర్ఎస్ ఒక్కటేనంటూ కాంగ్రెస్ నేతలు, టీడీపీ లీడర్లు ఆరోపిస్తున్నారు. ఎవరి వాదన ఎలా ఉన్నా లీడర్ల టూర్లలో కనిపిస్తున్న జెండాలు, ఫ్లెక్సీలు మరింత ఇంట్రెస్టింగ్‌గా మారాయి. అసలు తెలంగాణ పాలిటిక్స్‌లో ఏం జరుగుతోంది? ఎవరి మద్దతు ఎవరికి ఉంది? ఒకరి గెలుపు మరొకరికి ఎందుకు ఆనందాన్ని ఇస్తున్నట్లు.?

అక్కడ వాళ్లు గెలిస్తే..ఇక్కడ వీళ్లకు ఆనందం. ఇక్కడ వీళ్లు గెలిస్తే అక్కడ వాళ్లకు ఆనందం. అవును ఇది తెలంగాణ సెంట్రిక్‌గా జరుగుతోన్న సరికొత్త చర్చ. తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం ఉండాలని..ఏపీలో టీడీపీ క్యాడర్ కోరుకుంటుందని..ఏపీలో టీడీపీ అధికారంలో ఉండాలని రేవంత్ అభిమానులు కోరుకుంటారనే ఓ వాదన. ఇదే క్రమంలో చంద్రబాబు, రేవంత్ చీకటి ఒప్పందాలు..లోపాయికారి సంబంధాలు అంటూ బీఆర్ఎస్ ఎప్పటికప్పుడూ అటాక్ చేస్తూనే ఉంటుంది.

దుష్మన్ కా దుష్మన్ అప్నా దోస్త్..!

లేటెస్ట్‌గా వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేసిన వ్యాఖ్యలు మరింత ఇంట్రెస్టింగ్‌గా మారాయి. వైసీపీ క్యాడర్..తెలంగాణలో కేసీఆర్ గెలవాలని కోరుకుంటారని.. బీఆర్ఎస్ క్యాడర్ ఏపీలో జగన్ అధికారంలోకి రావాలని కోరుకుంటారని చెప్పారు. దీనికి ఆయన ఒక ఈక్వేషన్ కూడా చెప్పి చర్చకు దారి తీశారు. అదే దుష్మన్ కా దుష్మన్ అప్నా దోస్త్ అనే పాయింట్ తప్ప..వేరే కారణాలు ఏమి ఉండవంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిజానికి తెలంగాణలో రేవంత్ సీఎం అయినప్పుడు కాంగ్రెస్ ర్యాలీల్లో ..రేవంత్ ఇంటి దగ్గర టీడీపీ



జెండాలు కనిపించాయి. మరోవైపు జగన్ పర్యటనల్లో కేసీఆర్, కేటీఆర్ ఫోటోలు కనిపించడం కూడా పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారింది.

లేటెస్ట్‌గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం పర్యటనలో..వైసీపీ జెండాలు కనిపించాయి. కేటీఆర్ ర్యాలీలో వైసీపీ ఫ్లాగ్స్‌తో, జగన్ నినాదాలతో సందడి చేశారు ఫ్యాన్ పార్టీ అభిమానులు. ఖమ్మం జిల్లాలో వైసీపీకి పట్టుంది. టీడీపీకి కూడా క్యాస్ట్ ఈక్వేషన్స్ పరంగా మంచి బలమే ఉంది. ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ఇటు కాంగ్రెస్‌లో కీలకంగా ఉన్న నేతలు..అటు బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న నేతలు వైసీపీ, టీడీపీ నుంచి వచ్చిన వారే. 2014లో ఖమ్మంలో మూడు ఎమ్మెల్యేలు సహా, ఒక ఎంపీ సీటును గెలుచుకుంది వైసీపీ. టీడీపీ కూడా ఖమ్మంలో ఒక సీటును, 2018లో రెండు సీట్లను గెలుచుకుంది. సీట్ల పరంగానే కాదు..వైసీపీ, టీడీపీ అభిమానులు కూడా ఖమ్మం జిల్లాలో డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉన్నారు.

కేటీఆర్ ఖమ్మం పర్యటనలో వైసీపీ ఫ్లాగ్స్..

అయితే రేవంత్ ఆల్రెడీ చంద్రబాబుతో కలిసి పని చేసిన నేతగా..వాళ్లిద్దరూ ఒక్కటే అన్న భావనతో..గత ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ క్యాడర్ ఔట్‌రైట్‌గా కాంగ్రెస్‌కు సపోర్ట్ చేసిందన్న ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికలు రాబోతున్న వేళ కేటీఆర్ ఖమ్మం పర్యటనలో వైసీపీ ఫ్లాగ్స్ కనిపించడం చర్చకు దారితీస్తోంది. ఖమ్మంలో వైసీపీ క్యాడర్, జగన్ అభిమానులు బీఆర్ఎస్ వెంట మద్దతుగా నిలిస్తే..పోటీ మరోలా ఉంటుందన్న అంచనాలున్నాయి.

జగన్ కార్యక్రమాల ఫ్లెక్సీల్లో కేసీఆర్, కేటీఆర్ ఫోటోలు..

అటు ఏపీ మాజీ సీఎం జగన్ కార్యక్రమాల ఫ్లెక్సీల్లో కేసీఆర్, కేటీఆర్ ఫోటోలు. బీఆర్ఎస్ కార్యక్రమాల్లో వైఎస్ జగన్ ఫ్లెక్సీలు, వైసీపీ జెండాలు కనిపించడంతో తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అసలేం జరుగుతోందన్నది హాట్ టాపిక్‌గా మారింది. గతేడాది నవంబర్‌లో వైఎస్ జగన్ హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టుకు వచ్చిన సందర్భంగా అభిమానులు ఆయనకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీబీఐ కోర్టు దగ్గర ఓ అభిమాని ప్రదర్శించిన ఫ్లెక్సీలో జగన్‌తో పాటు కేటీఆర్ ఫోటోను ఉంచారు. జగన్ కోర్టు నుంచి లోటస్ పాండ్ కు వెళ్లే క్రమంలో వైసీపీ జెండాలతో పాటు అక్కడక్కడ బీఆర్ఎస్ జెండాలు కూడా కనిపించాయి.

జగన్ పుట్టిన రోజు కూడా ఇదే సీన్ రిపీట్ అయ్యింది. జగన్ బర్త్ డే సందర్భంగా తాడేపల్లిలో కేసీఆర్, కేటీఆర్, జగన్‌తో కూడిన ఫ్లెక్సీ వెలిసింది. అది కూడా రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపింది.

ఇక ఇటు తెలంగాణ సీఎం రేవంత్..అటు ఏపీ సీఎం చంద్రబాబు దోస్తీ అనే ప్రచారం ఓవైపు..జగన్, కేసీఆర్ మిత్రులంటూ కాంగ్రెస్ విమర్శలు రెగ్యులర్ అయిపోయాయి. ఇలా తెలంగాణ సెంట్రిక్‌గా టీడీపీ వర్సెస్ వైసీపీ..బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ రాజకీయరౌనెక్ట్ లెవల్ హీట్‌ను క్రియేట్ చేస్తోంది.

## 'స్వతంత్రానంతరం దేశ చరిత్రను చెరిపివేసేందుకు కుట్రలు'- సోమనాథ్ శౌర్య యాత్రలో మోదీ

గుజరాత్, అమృత్ తెలంగాణ: స్వాతంత్రత్యానంతరం దేశ చరిత్రను చెరిపివేసేందుకు కొందరు కుట్రలు పన్నారని ఆరోపించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. నిజమైన చరిత్రలోని హింస, ద్వేషం, ఉగ్రవాదాన్ని దాచిపెట్టి, సంపంద కోసం సోమనాథ్పై దాడి చేశారని చెప్పారని గుర్తు చేశారు. సర్దార్ పటేల్ సోమనాథ్ ఆలయాన్ని పునర్ నిర్మించాలని అనుకుంటే చాలా మంది అడ్డుకున్నారని విమర్శించారు. వెయ్యేళ్ల క్రితం దురాక్రమణదారులు ఈ ప్రాంతాన్ని సొంతం చేసుకున్నామని భావించారని, కానీ నేటికీ ఆలయంపై జెండా ఎగురుతుందన్నారు. ఇదే భారత శక్తి సామర్థ్యాలను, బలాన్ని ప్రపంచానికి చాటి చెపుతుందని అన్నారు. గుజరాత్లోని సోమనాథ్ ఆలయంలో నిర్వహించిన స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"గజినీ నుంచి ఔరంగజేబ్ వరకు అనేక మంది సోమనాథ్ ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. అచ్చం అలాగే మన దేశాన్ని నాశనం చేసేందుకు విదేశీ దురక్రామణదారులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. కానీ వారు సోమనాథ్ను, భారత్ను ఏం చేయలేరు. 1,000 ఏళ్ల క్రితం మన పూర్వీకులు సోమనాథ్ ఆలయం కోసం వారి ప్రాణాలను అర్పించారు. దురాక్రమణదారులు ఆలయాన్ని ధ్వంసం చేసి విజయం సాధించామని అనుకున్నారు. కానీ వెయ్యేళ్ల తర్వాత కూడా సోమనాథ్ ఆలయంపై ఇంకా జెండా ఎగురుతూనే ఉంది. భారత అస్థిత్వానికి, గౌరవానికి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ అనేది ప్రతీక. ఒకవేళ సోమనాథ్ ఆలయం సంపద కోసమే అయితే, మొదటి సారి జరిగింది సరిపోయేది. కానీ ఆలయంపై పదేపదే దాడి చేసి దేవుడిని అపవిత్రం చేశారు. సోమనాథ్ స్వాభిమాన్ యాత్రకు వెయేళ్లు, ఆలయ పునర్ నిర్మాణానికి 75 ఏళ్లు పూర్తయ్యాయి. సోమనాథ్ ఆలయ చరిత్ర కేవలం విధ్వంసం, ఓటమి గురించే కాదు. ఇది పునర్నిర్మాణం, విజయానికి



సంబంధించిన కథ. కొందరు దురాక్రమణదారులు చరిత్రను తగ్గించేందుకు ప్రయత్నించారు. కానీ సోమనాథ్ ఆలయం ఇప్పటికీ బలంగా నిలబడింది. అలాంటి సోమనాథ్ ఆలయ ట్రస్ట్ ఛైర్మన్గా సేవలందించే అవకాశం రావడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. వెయ్యి మంది విద్యార్థులు 72 గంటల పాటు నిరంతరాయంగా ఓంకార మంత్రాన్ని పటించారు."

# జయంతి వేడుకల్లో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఆదివారం వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో వడ్డెర జాతిపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా మొదలైన సంఘర్షణను సాయుధ పోరాటంగా మలిచిన కీలక పాత్ర ఓబన్నదేనని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేపట్టిన సాయుధ పోరాటంలో వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఇలాంటి వీరయోధుల జయంతులను ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని, వారి పోరాట గాథలను నేటి తరాలకు పరిచయం చేయడంలో ఇవి కీలకమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రాజలింగు, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు.



అమృత తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఆదివారం కలెక్టరేట్ లో నీ సమావేశం మందిరంలో వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, సంఘం నాయకులు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు. పలువురు మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు. వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు, కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు విషయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయిధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారన్నారు. ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాథల్ని తెలిపిన వారిమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, సంఘు నాయకులు, ఇతర అధికారు, సిబ్బంది, పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయంపై ఉక్కుపాదం

**జిల్లా వ్యాప్తంగా దుకాణాలు, స్టేషనరీల పై ఆకస్మిక తనిఖీలు**

**కఠిన చర్యలు తీసుకోబోతున్న జిల్లా పోలీసులు**

**చైనా మాంజా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎటువంటి రాజీ ఉండదు-- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఈ రోజు చైనా మాంజా (చైనీస్ నూలు / నైలాన్ మాంజా) విక్రయాలపై జిల్లా పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాలు, స్టేషనరీ షాపులు, ఇతర విక్రయ కేంద్రాలలో నిషేధిత మాంజా విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై విస్తృతంగా పరిశీలించారు. చైనా మాంజా వినియోగం ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదకరమని, గతంలో పక్షులు, వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణ నష్టం కూడా సంభవించిన సందర్భాలు ఉన్నాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం చైనా మాంజా విక్రయం, నిల్వ మరియు వినియోగాన్ని పూర్తిగా నిషేధించిందని స్పష్టం చేశారు. నిషేధాన్ని ఉల్లంఘించి చైనా మాంజా విక్రయించినా, నిల్వ ఉంచినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో అన్ని మార్గాల ద్వారా జరుగుతున్న విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు చైనా మాంజా కొనుగోలు చేయకుండా జాగ్రత్త వహించాలని, ఎక్కడైనా నిషేధిత మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 / 112 కు తెలియజేయాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చైనా మాంజా వినియోగించకుండా అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## స్వర్గీయ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేమూద్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చోడ మండల కేంద్రంలో స్వర్గీయ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేమూద్ ఖాన్ కుటుంబ సభ్యులను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. మహేమూద్ ఖాన్ స్వర్గస్తులై సంవత్సరికం సందర్భంగా ఆయన కుటుంబాన్ని కలసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన మహేమూద్ ఖాన్ గారి సేవలను కొనియాడారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ఏవైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కళ్యాం నారాయణ రెడ్డి, షేక్ మహేబూబ్, షాఫిక్, మైనారిటీ సెల్ చైర్మన్ ముస్తఫా, ఎస్సి సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ జాహిద్ మొహియుద్దీన్, శివకాంత్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం, శివ తదితరులు ఉన్నారు

# పద్మశాలి సామాజికవర్గం రాజకీయంగా ఎదగాలి

రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: పద్మశాలి సామాజిక వర్గం రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన సామాజిక వర్గం పద్మశాలి సామాజిక వర్గం అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. పద్మశాలి సర్పంచులు ఉపసర్పంచుల సన్మానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పద్మశాలికి చెందిన నాయకులు గ్రామ పట్టణ స్థాయిలో ఉన్న పద్మశాలీలను రాజకీయంగా ఎదగడానికి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గోలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# మునిసిపల్ ఎన్నికల్లో ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి

**ఉమ్మడి జిల్లా నాయకులకు కేటీఆర్ దిశానిర్దేశం**

**సమావేశానికి హాజరయిన మాజీమంత్రి జోగు రామన్న**



సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా అదిలాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ బ్యూరో రానున్న మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ లో ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి అదిలాబాద్ ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు హాజరయ్యారు.

# కొట్టాలలో గడ్డివాము దగ్ధం



మద్రిగూడ :అమృత్ తెలంగాణ: ప్రమాదవశాత్తు గడ్డి కట్టలు దగ్ధం అయ్యి రూ.50 వేల నష్టం జరిగిన సంఘటన మండలంలోని కొట్టాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కంబాలపల్లి యాదయ్య ఇంటి వద్ద కొంతమంది చిన్న పిల్లలు తెలవక గడ్డి కట్టలకు నిప్పు పెట్టడంతో కంబాలపల్లి యాదయ్య కు చెందిన గడ్డి కట్టలు పూర్తిగా కాలిపోయి దాదాపు రూ.50 వేల నష్టం జరిగిందని ఆయన తెలిపారు. అటుగా వెళుతున్న కొంతమంది వ్యక్తులు గమనించి మంటలను చల్లార్చి భారీ ప్రమాదాన్ని తగ్గించారని ఆయన పేర్కొన్నారు. బకెట్ల ద్వారా నీళ్లు పోసి మంటలను అదుపులోకి తెచ్చిన గ్రామానికి చెందిన కల్లేట్ల సత్యనారాయణ,కల్లెట్ల యాదయ్య,కొలుగూరి ప్రశాంత్ ను ఆయన అభినందించారు.

# చైనా మాంజా వినియోగం నిషిద్ధం




రాయపోల్ :అమృత్ తెలంగాణ: ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మాంజా (నైలాన్ దారాలు) వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చైనా మాంజా కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణనష్టం సంభవించిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలో చైనా మాంజా నిల్వలు, విక్రయ కేంద్రాలపై ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించి చైనా మాంజాను వాడినా లేదా అమ్మినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ పిల్లలను చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉంచాలని సూచించారు. నిబంధనలను పాటిస్తూ, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల నుంచి ప్రాణ భద్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ఎక్కడైనా నిషేధిత చైనా మాంజా వినియోగం లేదా విక్రయం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.

# గంటలో దోపిడి కేసును చేదించిన టూ టౌన్ పోలీసులు

**ముగ్గురు నిందితుల అరెస్ట్, రిమాండ్.**

**రూ 1000 నగదు, సెల్ఫోన్, ద్విచక్ర వాహనం స్వాధీనం**

**అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**టూ టౌన్ సిఐ నాగరాజు.**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని మార్కెట్ యార్డ్ వద్ద బాధితుడు మునేశ్వర్ గౌరవ్ విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో ముగ్గురు తెలియని నిందితులు ఒక వాహనంపై వచ్చి అతనిని అడ్డుకొని బలవంతంగా అతని వద్ద ఉన్న 1050 రూపాయలను సెల్ఫోన్ లాక్కొని పారిపోయారు. మరుసటి రోజు అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన పోలీసు యంత్రాంగం హుటాహుతిన నిందితులను గుర్తించి గంటలోపు వారిని పట్టుకోవడం జరిగింది.

నిందితులు

1) గజ్బే కరణ్ (27) s/o సంజయ్, వెల్డింగ్ వర్కర్, నెహ్రూ చౌక్.

2) షేక్ మోయిన్, డాల్డా కంపెనీ ఏరియా.

3) అర్బాజ్ ఖాన్ (21), కుర్షిత్ నగర్.

లుగా గుర్తించడం జరిగింది. జల్సా లకు అలవాటు పడి నేరాన్ని చేయడం జరిగింది అని తెలిపారు. వారి వద్ద నుండి దోపిడీ చేసిన డబ్బు నుండి వెయ్యి రూపాయల నగదు, సెల్ఫోన్, దోపిడీకి యత్నించిన వాహనాన్ని స్వాధీనం చేసుకొని ముగ్గురి పై ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. గంటలోపు చేదించిన కారణంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# సమన్వయంతోనే గెలుపు: ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: మున్సిపాల్టీగా అవతరించిన నియోజకవర్గ కేంద్రం అశ్వారావుపేటలో జరిగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ తో పాటు కౌన్సిలర్లుగా కాంగ్రెస్ ప్రతినిధులే గెలవాలనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సత్యసాయి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి వార్డుకు పదిమందితో ఎన్నికల ప్రచారం,నిర్వహణ కోసం ప్రత్యేక సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలని సూచించారు.మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన విధివిధానాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్యే ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని, ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించాలని అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు మేలు చేస్తున్న పథకాల పై అవగాహన పెంచడం ద్వారా పార్టీకి బలమైన మద్దతు లభిస్తుందని తెలిపారు. అలాగే ఐక్యత, క్రమశిక్షణ, సమన్వయంతో కూడిన పని తీరే విజయానికి మార్గమని పేర్కొన్నారు. ప్రతి వార్డు స్థాయిలో బూత్ కమిటీలను బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుందనే నమ్మకాన్ని కల్పించాలని సూచించారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం అవ్వాలి మెజారిటీ స్థానాలు గెలుచుకోవాలి

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్.





రాయికల్ అమృత్ తెలంగాణ జనవరి 11: మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో భాగంగా ప్రగతి స్కూల్ లో సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న నేపధ్యంలో కార్యకర్తలంతా ఎన్నికలకు సిద్ధం కావాలి అన్నారు. రాయికల్ మున్సిపల్ కౌన్సిల్ లో మెజారిటీ స్థానాలు గెలుచుకునేలా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం నిర్వహించాలి అన్నారు.రాయికల్ పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

# ఒడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి.







జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 11:జిల్లా కేంద్రంలోని గోవింద్ పల్లె సమీపంలో వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ

స్వాతంత్ర ఉద్యమ నాయకుడు వడ్డే ఓబన్న వడ్డే ఓబన్న అందరికీ స్ఫూర్తి దాత స్వాతంత్రం ఉద్యమం అనేది కేవలం ఒక కులానికి మతానికి సంబంధించింది కాదు నిరుపేద వర్గాలు శ్రమపై జీవించేటువంటి వారు స్వాతంత్ర ఫలాలు అనుభవించాలి ప్రజాస్వామ్యత పాలన కావాలని ఉద్యమించడం గర్వకారణం ఆనాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఈస్ట్ ఇండియా కంపెనీపై తిరుగుబాటు చేసి ఉద్యమించినప్పుడు సైన్యాధిపతిగా వారికి సైన్య అధ్యక్షుడిగా నిరుపేద వర్గాల అందర్నీ కూడగట్టుకుని బ్రిటిష్ సామ్రాజ్యవాదం పై ఉద్యమించినటువంటి నాయకుడు వడ్డే ఓబన్న వడ్డెర కులస్తులు శ్రమ జీవులు భార్య భర్తలు ఇద్దరు కూడా రోజు వారీ కూలీ కష్టం చేసి జీవనం గడుపుతారు అన్నారు.వడ్డెర కుల సభ్యుల సమస్యల పరిష్కారానికి తోడ్పడుతానని అన్నారు,భవన నిర్మాణ పనులు, కొనసాగుతున్నాయి అంటే వడ్డెర కులస్థులే అని అన్నారు వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణకు కృషి చేస్తానని అన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ భూరం సంజీవ్ ను సన్మానించిన వడ్డెర సంఘ సభ్యులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ న్యూస్ జనవరి 11: మండలంలోని గోదురు గ్రామంలో వడ్డెర సంఘ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ భూరం సంజీవ్ ను సన్మానించారు. ఆదివారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవంలో భాగంగా వడ్డరి కాలనీలో ఉన్న వడ్డే ఓబన్న విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు అట్టి కార్యక్రమంలో నూతనంగా డాక్టరేట్ అవార్డు అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ బూరం సంజీవ్ ను సన్మానించారు. బురం సంజీవ్ మాట్లాడుతూ..కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో 1807 జనవరి 11న సంచార జాతికి చెందిన వడ్డెర కులంలో ఓబన్న జన్మించారని, శిస్తులు వసూలు విషయంలో బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ అధికారులకు మరియు రేనాటి పాలెగాళ్లకు మధ్య ప్రారంభమైన ఘర్షణలు క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటం ఇందులో ముఖ్యమైందన్నారు. ఈ పోరాటంలో సైన్యాధ్యక్షుడిగావున్న వడ్డే ఓబన్న వీరోచిత పాత్రను పోషించారని, వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని పదివేలమందితో ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన మహోన్నత వ్యక్తి వడ్డే ఓబన్న అని అన్నారు. ప్రతి సంవత్సరం వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు ఘనంగా జరపాలని అన్నారు ఈ సందర్భంగా నన్ను సన్మానించిన వడ్డెర సంఘ సభ్యులకు గ్రామ ప్రజలకు సర్పంచ్ ఉప సర్పంచ్ కు అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు వడ్డెర సంఘ సభ్యులు సర్పంచ్ ఉప సర్పంచ్లు కార్యవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గూదూరులో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

## పాల్గొన్న సర్పంచ్ బండి రాజేష్,ఉప సర్పంచ్ ఓంకార్ లక్ష్మణ్.



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ జనవరి 11: మండలంలోని గోదురు గ్రామంలో వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి రాజేష్ ఉపసర్పంచ్ ఓంకార లక్ష్మణ్ ,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ భూరం సంజీవ్ పాల్గొన్నారు నూతన సర్పంచి ఉప సర్పంచ్ లు గా ఎన్నుకోబడ్డ వీరికి వడ్డెరకాల సంఘ సభ్యులు సన్మానించారు. డాక్టరేట్ అవార్డ్ గ్రహీత భూరం సంజీవ్ ను సన్మానించారు.కార్యక్రమంలో సర్పంచ్ ,ఉప సర్పంచ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని అన్నారు.జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని అన్నారు కార్యక్రమంలో వడ్డెర సంఘ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మన ఊరు మన జెండా కార్యక్రమం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మన ఊరు మన జెండా కార్యక్రమం లో భాగంగా తలమడుగు మండలం అర్లి కె గ్రామం లో ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ మాల కులస్తులు అంత ఐక్యత గా ఉండి సామజికంగా, ఆర్థికంగా, రాజకీయం గా ఎదిగి ఆదర్శవంతం గా ఉండి అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు ప్రహాలదు, అశోక్, కిరణ్ కుమార్, వెంకట స్వామి, క్రాంతి, ప్రకాష్, గజానన్, రాకేష్, మొదలగు వారు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో భాగంగా మొట్టె కిరణ్ కుమార్ అర్లి కె సంఘం కి తనవంతుగా జిల్లా అధ్యక్షుల చేతుల మీదుగా ఐదు వేల రూపాయలు స్వచ్ఛంద విరాళం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం లో సమస్త అర్లి కె మాల కులస్తులు అందరు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సర్పంచులను సన్మానించనున్న కేటీఆర్



ఊరుకొండ :అమృత్ తెలంగాణ: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా గెలిచిన బీఆర్ఎస్ నూతన సర్పంచ్ లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా సన్మానిస్తారని, మండలంలో గెలుపొందిన ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ ఊరుకొండ మండల అధ్యక్షులు ధ్యాప వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బీఆర్ఎస్ ఊరుకొండ మండల అధ్యక్షులు ధ్యాప వీరారెడ్డి నవతెలంగాణతో మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంబిసి చర్చ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభ లో బీఆర్ఎస్ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు, పోటీ చేసిన అభ్యర్థులు, జిల్లా, మండల, అన్ని మున్సిపాలిటీ ల నాయకులు, విద్యార్థి విభాగం, సోషల్ మీడియా కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

# విహారయాత్రలో వెల్మగూడం పాఠశాల బృందం



పెద్దవూర :అమృత్ తెలంగాణ: నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం వెల్మ గూడెం విద్యార్థులు సంక్రాతి సెలవుల్లో ఆదివారం హైదరాబాద్ లోని పలు ముఖ్య మైన ప్రాంతాలు, గోల్కొండ కోట, చార్మినార్, హైకోర్టు, జూపార్క్, బిర్లా మందిర్, సాలారజింగ్ మ్యూజియం వంటి చారిత్రాత్మక ప్రాంతాలు తిలకించుటకు వెళ్లారు. సుమారు 35 మంది విద్యార్థులు, ఐదుగురు ఉపాధ్యాయులు ప్రాధానోపాధ్యాయులు చీదేళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో బయలు దేరారు. విద్యార్థులు అందరూ ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉరకలు వేస్తూ తిలకించారు. ఈ కార్యక్రమం లో పెద్దవూర సీనియర్ రిపోర్టార్ మూలశేఖర్ రెడ్డికార్యక్రమం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, రామాంజి రెడ్డి, వెంకటయ్య, హరీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పందన సొసైటీ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం



ఆలేరు : అమృత్ తెలంగాణ: ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో ఆదివారం స్పందన పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ కంతి మధు,ఉప సర్పంచ్ దూడల శ్రీధర్,పంచాయతీ కార్యదర్శి స్వప్నలకు అభినందనలు తెలుపుతూ పూలమాలలతో శాల్వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఖుర్షిద్ పాషా మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన పదవి గ్రామ అభివృద్ధి తో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరారు. గ్రామానికి సేవ చేసే అదృష్టం సర్పంచ్ పదవి అందరికీ లభించదని వచ్చిన పదవి ద్వారా సేవ చేసి పేరు గడించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు పంతుల శ్రీనివాస్,మంత్రి దేవేందర్,దయ్యాల తులసి దాస్,డాక్టర్ లక్ష్మయ్య,పెండ్యాల వెంకటేష్,కూరాకుల రాములు, చింతల రామకృష్ణ,భద్రయ్య బచ్చు మల్లయ్య పాల్గొన్నారు.

# టంగుటూరు కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



ఆలేరు :అమృత్ తెలంగాణ: టంగుటూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు హాజరై నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండి శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అలాగే ఉపాధ్యక్షుడిగా కల్లేపు నరేష్,ప్రధాన కార్యదర్శిగా జూకంటి గణేష్, కార్యదర్శిగా ఎలగందుల వెంకటేశ్,సహాయ కార్యదర్శిగా అవునూరి శ్రీనాథ్,కోశాధికారిగా జాలపు కొండల్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.నూతనంగా ఎన్నికైన కమిటీ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# కొత్త సీసాలో పాత సారా వల్లె కాంగ్రెస్ తీరు

దుబ్బాక :అమృత్ తెలంగాణ: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో టీయూఎఫ్ఐడీసీ ద్వారా దుబ్బాక మున్సిపాలిటీకి రూ.15 కోట్లు మంజూరయ్యాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ వచ్చాక ఆ నిధుల్ని వెనక్కి తీసుకొని.. తిరిగి రెండేళ్ల తర్వాత ' పట్టణాభివృద్ధి' పేరిట రూ.15 కోట్లు మంజూరు చేశామని గొప్పలు చెప్పుకోవడం.. కొత్త సీసాలో పాత సారా వలే ఉందని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం దుబ్బాకలోని బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలోనే దుబ్బాకలో ఐఓసీ, 100 బెడ్స్ హాస్పిటల్, ఐటీఐ కాలేజ్, బస్టాండ్, కేసీఆర్ స్కూల్, డబుల్ బెడ్రూంలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చిన రెండేళ్లలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా తాను ఒక్క అభివృద్ధికి కార్యక్రమానికి శంకుస్థాపన చేసిన దాఖలాలు లేవని, ఇది పూర్తిగా అందాఖానూన్ ప్రభుత్వం లా ఉందని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎలక్షన్ల నేపథ్యంలో ఆగ మేఘాల మీద దుబ్బాక మున్సిపాలిటీలో శంకుస్థాపనలు చేసేందుకు మంత్రి రావడం విడ్డూరంగా ఉందన్నారు. కొత్తగా దుబ్బాకకు ఎన్ని నిధులు మంజూరు చేస్తారో చెప్పాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామిని డిమాండ్ చేశారు. అనంతరం దుబ్బాక మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన పర్స దేవరాజ్ ముదిరాజ్ (అచ్చుమాయిపల్లి సర్పంచ్) ను ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు వంశీకృష్ణ, శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు యాదగిరి, స్వామి, భూమిరెడ్డి, బండి రాజు, పలువురు పాల్గొన్నారు.



# సీఎం కప్ క్రీడల్లో యువత మండలానికి పేరు తేవాలి

రాయపోల్ :అమృత్ తెలంగాణ: రాయపోల్ మండలంలోని యువత సీఎం కప్‌లో పేర్కొన్న వివిధ క్రీడల్లో చురుకుగా పాల్గొని మండలానికి మంచి పేరు తీసుకురావాలని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస పిలుపునిచ్చారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యువత ఖాళీ సమయాన్ని దురలవాట్లకు బానిసలుగా మార్చుకోకుండా క్రీడల వైపు మళ్లించాలన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా పెంపొందిస్తాయని, రోజువారీ జీవితంలో క్రీడలకు సమయం కేటాయించడం ద్వారా శరీరకద్రత్వంతో పాటు ఆరోగ్యం ఉంటారన్నారు. సీఎం కప్ వంటి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి మంచి అవకాశమని ఆమె పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు ముందుకు వచ్చి పోటీల్లో పాల్గొని రాయపోల్ మండలానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని కోరారు.క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, ఐక్యత, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, ఇవే యువతను భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుతాయని ఎస్ఐ కుంచం మానస తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉప సర్పంచ్ హనుమంతు రాజు, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, జాతీయ క్రీడాకారుడు ఉషనగళ్ల స్వామి, పోలీస్ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.




# 90 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత




టేకుమట్ల :అమృత్ తెలంగాణ: పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసే సన్నబియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న మూడు ట్రాలీలను ,90 క్వింటాలుల సన్నబియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు టేకుమట్ల మండలం బుర్నపల్లి గ్రామ మానేరు వాగు మీదుగా కాల్వ శ్రీరాంపూర్ నుండి మహారాష్ట్ర సిరివంచకు వెళుతున్న మూడు ట్రాలీలలోనీ 90 క్వింటాలుల సన్నబియ్యాన్ని సివిల్ సప్లై ఆర్ఐ రాజు పట్టుకొని టేకుమట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై దాసరి సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గోరికొత్తపల్లి మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన బొమ్మల శ్రీధర్ (28), జక్కుల శ్రీకాంత్, రేగొండ మండలం కోడువటాంచ గ్రామానికి చెందిన కట్ల శ్రీనివాస్ (25) రేగొండ, గోరికొత్తపల్లి మండలాలలో గల పిడిఎస్(రేషన్) సన్నబియ్యాన్ని తక్కువ ధరకు కొని సిరివంచలోని వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముకోవాలని వారు భావించారు. అయితే పోలీసులు పక్కా సమాచారం మేరకు టేకుమట్ల మండలం బోర్నపల్లి మానేరు వాగు మీదుగా కాలువ శ్రీరాంపురం మండలం నుండి సిరివంచ కు బియ్యాన్ని తీసుకు వెళ్తున్న క్రమంలో సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ఆర్ఐ రాజు పట్టుకున్నారు. ఈ క్రమంలో మూడు వాహనాలను, ముగ్గురు వ్యక్తులను, బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సివిల్ సప్లై ఆర్ ఐ రాజు తెలిపారు. ఫిర్యాదు మేరకు వాహనాలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు.

# ఘనంగా ఒడ్డెర ఓబన్న జయంతి వేడుకలు.!



మల్హార్ రావు :అమృత్ తెలంగాణ: అఖిల భారత స్వాతంత్ర సమరయోధుడు, మహనీయుడు వడ్డెర ఓబన్న 219వ జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో వడ్డెర సంఘం జిల్లా కార్యదర్శి చల్ల కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యదితులుగా సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజుగౌడ్, వార్డు సభ్యులు వొన్న తిరుపతి రావు, ఇందారపు సారయ్య, చల్లా మహేందర్ హాజరై మాట్లాడారు. తెల్ల దొరల పన్ను వసూళ్ల తీరును సహించక తిరుగుబాటు చేసిన ధీరోదాత్తుడు, తెలుగు ప్రజలు గర్వించదగిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్నని కొనియాడారు. అనంతరం ఒబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు జక్కం రాజేందర్, ఓజల చంద్రచారి, మహేష్, కుమార్, మురళి, లక్ష్మన్, సుధాకర్ పాల్గొన్నారు.

---





# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్థమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ఒదన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు


# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా

బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా



మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.

# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com